# సంఖ్యా కాండము 36వ అధ్యాయము

## సెలోపెహాదు స్వాస్థ్యము అతని కుమార్తెలకు చెందవలెనన్న

1 యోసేపు పుత్రుల వంశములలో మాకీరు కుమారుడును మనష్షే మనుమడునైన గిలాదుయొక్క పుత్రువంశముల పెద్దలు వచ్చి
మోషే యెదుటను ఇశ్రాయేలీయుల పితరుల కుటుంబముల ప్రధానుల యెదుటను మాటలాడి యిట్లనిరి 2 – ఆ దేశమును వంతు చీట్ల
చొప్పున ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా ఇయ్యవలెనని యెహోవా మా యేలినవాని కాజ్ఞాపించెను. మరియు మా సహోదరుడైన
సెలోపెహాదు స్వాస్థ్యమును అతని కుమార్తెలకు ఇయ్యవలెనని మా యేలినవాడు యెహోవాచేత ఆజ్ఞనొందెను. 3 అయితే వారు ఇశ్రా
యేలీయులలో వేరు గోత్రముల వారి నెవరినైనను పెండ్లిచేసికొనిన యెడల వారి స్వాస్థ్యము మా పితరుల స్వాస్థ్యము నుండి తీయబడి,
వారు కలిసికొనిన వారి గోత్రస్వాస్థ్యముతో కలిసి, మాకు వంతు చీట్ల చొప్పున కలిగిన స్వాస్థ్యము నుండి విడిపోవును. 4 కాబట్టి ఇశ్రా
యేలీయులకు సునాద సంవత్సరము వచ్చునప్పుడు వారి స్వాస్థ్యము వారు కలిసికొనిన వారి గోత్రస్వాస్థ్యముతో కలుపబడును గనుక ఆ
వంతున మా పితరుల గోత్రస్వాస్థ్యము తగ్గిపోవుననగా

**Numbers 36** : ***The inheritance of the daughters of Zelophehad.*** 36:1 And the chief fathers of the families of the children of Gilead, the son of Machir, the son of Manasseh, of the families of the sons of Joseph, came near, and spake before Moses, and before the princes, the chief fathers of the children of Israel: 36:2 And they said, The LORD commanded my lord to give the land for an inheritance by lot to the children of Israel: and my lord was commanded by the LORD to give the inheritance of Zelophehad our brother unto his daughters. 36:3 And if they be married to any of the sons of the *other* tribes of the children of Israel, then shall their inheritance be taken from the inheritance of our fathers, and shall be put to the inheritance of the tribe whereunto they are received: so shall it be taken from the lot of our inheritance. 36:4 And when the jubile of the children of Israel shall be, then shall their inheritance be put unto the inheritance of the tribe whereunto they are received: so shall their inheritance be taken away from the inheritance of the tribe of our fathers.

## వారు తమ తండ్రి గోత్రవంశములోనే పెండ్లి చేసికొనవలెను.

5 మోషే యెహోవా సెలవిచ్చినట్లు ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించి యిట్లనెను – యోసేపు పుత్రుల గోత్రికులు చెప్పినది
న్యాయమే. 6 యెహోవా సెలోపెమాదు కుమార్తెలను గూర్చి సెలవిచ్చిన మాట ఏదనగా – వారు తమకు ఇష్టులైనవారిని పెండ్లిచేసికొన
వచ్చునుగాని వారు తమ తండ్రి గోత్రవంశములోనే పెండ్లి చేసికొనవలెను. 7 ఇశ్రాయేలీయుల స్వాస్థ్యము ఒక గోత్రములోనుండి వేరొక
గోత్రములోనికి పోకూడదు. ఇశ్రాయేలీయులలో ప్రతివాడును తన తన పితరుల గోత్రస్వాస్థ్యమును హత్తుకొని యుండవలెను. 8 మరియు
ఇశ్రాయేలీయులకు వారి వారి పితరుల స్వాస్థ్యము కలుగునట్లు, ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వాస్థ్యముగల ప్రతి కుమార్తెయు తన
తండ్రి గోత్రవంశములోనే పెండ్లిచేసికొనవలెను, 9 స్వాస్థ్యము ఒక గోత్రములో నుండి వేరొక గోత్రమునకు పోకూడదు. ఇశ్రాయేలీయుల
గోత్రములు వారి వారి స్వాస్థ్యములో నిలిచియుండవలెను. 10 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు సెలోపెహాదు కుమార్తెలు చేసిరి.
11 సెలోపెహాదు కుమార్తెలైన మమలా, తిర్సా, హొగ్లా, మిల్కా, నోయా తమ తండ్రి సహోదరుని కుమారులను పెండ్లి చేసికొనిరి.
12 వారు యోసేపు కుమారులైన మనష్షీయులను పెండ్లిచేసికొనిరి గనుక వారి స్వాస్థ్యము వారి తండ్రి గోత్రవంశములోనే నిలిచెను.
13 యెరికో యొద్ద యొర్దానుకు సమీపమైన మోయాబు మైదానములలో యెహోవా మోషేచేత ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన
విధులును ఆజ్ఞలును ఇవే.

***The daughters of Zelophehad are to marry in their own tribe-*** 36:5 And Moses commanded the children of Israel according to the word of the LORD, saying, The tribe of the sons of Joseph hath said well. 36:6 This is the thing which the LORD doth command concerning the daughters of Zelophehad, saying, Let them marry to whom they think best; only to the family of the tribe of their father shall they marry. 36:7 So shall not the inheritance of the children of Israel remove from tribe to tribe: for every one of the children of Israel shall keep himself to the inheritance of the tribe of his fathers. 36:8 And every daughter, that possesseth an inheritance in any tribe of the children of Israel, shall be wife unto one of the family of the tribe of her father, that the children of Israel may enjoy every man the inheritance of his fathers. 36:9 Neither shall the inheritance remove from *one* tribe to another tribe; but every one of the tribes of the children of Israel shall keep himself to his own inheritance. 36:10 Even as the LORD commanded Moses, so did the daughters of Zelophehad: 36:11 For Mahlah, Tirzah, and Hoglah, and Milcah, and Noah, the daughters of Zelophehad, were married unto their father's brothers' sons: 36:12 *And* they were married into the families of the sons of Manasseh the son of Joseph, and their inheritance remained in the tribe of the family of their father. 36:13 These *are* the commandments and the judgments, which the LORD commanded by the hand of Moses unto the children of Israel in the plains of Moab by Jordan *near* Jericho.